RNI NO. 2011/39006

# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

చిత్తూరు/తిరుపతి

సంపుటి : 3 సంచిక : 15 గురువారం 15, జనవరి 2026

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా




## రంకేసిన కోడె గిత్తలు..!

❖ పట్టుకునేందు యువకుల పోటీ ❖ అలరించిన పశువుల పండుగ

❖ జనసంద్రంగా మారిన అనుపల్లె

**రామచంద్రపురం, పబ్లిక్ టుడే :** సంక్రాంతి సందర్భంగా మొదటి పండుగ అయిన భోగి రోజున తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం అనుపల్లి గ్రామంలో పశువుల పండుగ బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జల్లికట్టు కార్యక్రమానికి పశువుల యజమానులు తమ కోడె గిత్తలు, పశువుల కొమ్ములను నునుపుగా చెక్కి, కొమ్ములకు రంగులు పూసి అందంగా తీర్చిదిద్దారు.

2 లో



### భోగి మంటల్లో జీవోలు కాదు..

## వైసీపీ అబద్ధాలే కాలాయి

### - మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం, పబ్లిక్ టుడే:** భోగి పండగ రోజున ప్రజలకు మేలు చేసే ప్రభుత్వ జీవోలను మంటల్లో దహనం చేయడం వైసీపీ రాజకీయ నిరాశకు నిదర్శనం... ఇది ప్రజాస్వామ్య నిరసన కాదు, ప్రజా మనో భావాలకు అవమానం అని టీడీపీ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. జీవోలను కాల్చడం కాదు,వైసీపీ అబద్ధాలు, వైఫల్యాలే ఆ మంటల్లో కాలుతున్నాయి అన్నారు.మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌కు అప్పగిస్తున్నామన్నది వైసీపీ సృష్టించిన తప్పుడు ప్రచారం.ఐదేళ్లు పూర్తి చేయలేని మెడికల్ కాలేజీలపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు.ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తే దాన్ని ప్రైవేటీకరణ అంటారా? అని ప్రశ్నించారు.వైసీపీ పాలనలో వైద్య వ్యవస్థ కుప్పకూలింది అని ఇప్పుడు

3 లో

### భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను

## భావితరాలకు అందిద్దాం..!

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- నారావారిపల్లెలో వైభవంగా సంక్రాంతి సంబరాలు

**చంద్రగిరి, పబ్లిక్ టుడే:** తనేటి సాంకేతిక యుగంలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు, కలలు కళాకారుల జీవన విధానాన్ని, పూర్వపు కళలను, కళాకారులను భావితరాలకు అందించి ఆదరిద్దామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ భవిష్యత్తు తరమైన మనవళ్ళకు పరిచయం చేసిన సన్నివేశాలు బుధవారం చోటు చేసుకున్నాయి. నారా నందమూరి కుటుంబాలు సంక్రాంతి సంబరాలు జరుపుకోవడానికి చంద్రగిరి మండలంలోని నారావారి పల్లికి చేరుకోవటం అందరికీ విధితమే.... భోగి పండుగ సందర్భంగా బుధవారం ఏకువ జామున ఇంటి ముందు భోగి మంటలు వేసి భోగిమంటల ఆవశ్యకతను భావితరాలై మనవాళ్లకు

2 లో



# రంకేసిన కోడెగిత్తలు..!

(మొదటిపేజీ తరువాయి)



అనంతరం గ్రామంలో ఎదురు తడికలతో ఏర్పాటు చేసిన దొడ్లల్లో పశువులను నిర్బంధించారు. పశువుల కొమ్ములకు తమ అభిమాన రాజకీయ, సినిమా నటుల ఫోటోలతో చెక్క పలకలు తయారు చేయించి. వివిధ రకాల రంగు కాగితాలతో, నెమలీకలతో అలంకరించి కుమ్ములకు కట్టారు. పశువులకు పసుపు కుంకుమ పెట్టి, పూలమాలతో సుందరంగా అలంకరించారు. మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు, పశువులు, కోడెగిత్తలను గుంపులు గుంపులుగా డప్పులు వాయిస్తూ టపాకాయలు పేల్చి బెదిరిస్తూ జల్లికట్టులోకి ప్రవేశింపజేసేందుకు సిద్ధం చేశారు. కోడె గిత్తలు రంకేసి, కాళ్లు దువ్వాయి.. దీంతో యువకులు వాటిని పట్టుకునేందుకు హుషారయ్యారు.

అనుపల్లి గ్రామంలో పశువుల పండగలో డబ్బులు వాయిస్తూ, యువకులు కేరింతలు కొడుతూ గుంపులు గుంపులుగా పోటీకి .. పట్టుకో.. పట్టుకో అంటూ .వదిలారు. యువకులు ఎద్దులను పట్టుకునేందుకు ఎంత ప్రయత్నించినా యువకుల తక్కువ ఎద్దులను నిలవరించారు. దీంతో అలరించిన పశువుల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జల్లికట్టును తిలకించేందుకు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి జనం తరలివచ్చారు. దీంతో అనుపల్లి గ్రామం జనసంద్రంగా మారింది. ఈ జల్లికట్టు కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యంత వైభవంగా జరిగింది. ఈ పశువులు పండుగలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసింది. పశువుల ఊరేగింపు కార్యక్రమం చక్కగా జరగడంతో గ్రామంలోని యువకులు, ప్రేక్షకులు ఆనందం వ్యక్తం చేస్తూ కేరింతలు, ఈజిల్లు, చిందులు వేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

---

### భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను

# భావితరాలకు అందిద్దాం..!





సీఎం చంద్రబాబు నాయుడు తెలియజేశారు. అనంతరం ఉదయం 11 గంటలకు పాత తరం నాటి కళాకారులైన గంగిరెద్దులు, హరిదాసులు, గొబ్బెమ్మలు వంటివారిని నారావారిపల్లి లోని స్వగృహానికి ఆహ్వానించారు హరిదాసులు పాటలు పాడుతూ ఇంటి ముందరకు రాగా వారిని ఇంటి లోపలికి పిలిచి సీఎం చంద్రబాబు నాయుడు, సతీమణి భువనేశ్వరి గంగిరెద్దుకు పట్టు వస్త్రం, హరిదాసు కు ఆర్థిక సహాయం అందజేసి, తన మనవళ్లకు వారికి చూపించి వారిని గురించి వివరించారు. వారితో కలిసి ఫోటోలు తీయించారు. మంగళ వాయిద్యాల తో గంగిరెద్దులను ఆడించటం వాటిని పట్టుకుని సరదా తీర్చుకోవటం వంటి చక్కటి ఫోటోలను కూడా తీయించారు. గొబ్బెమ్మలు ఆటలాడే వారిని చూపించి వారితో చక్కటి గొబ్బెమ్మ పాటలను పాడించి పిల్లలకు వినిపించారు. ఈ కళలను గురించి వివరించారు వాటి ప్రాముఖ్యతను గురించి తెలిపారు.. కొత్త కొత్త వాహనాల దాటికి తట్టుకోనలేక మరుగున పడిపోతున్న ఎడ్లబండ్లను చక్కగా అలంకరించి వాటికి పసుపు రంగు బెలూన్లను కట్టి ఎడ్ల బండ్ల పైన మనవడు దేవాన్సుతోపాటు బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని ఎంపీ భరత్ కుమార్ ల పిల్లలను కూడా అందులో ఎక్కించి రెండు మూడు సార్లు అటు ఇటు తిప్పారు. పిల్లలు ఎద్దుల బండిలో తిరుగుతూ అందరికీ చేతులు ఊపుతూ అందరికీ అభివాదం చేశారు. అనంతరం ఎదల బండి నుంచి కిందకు దిగి అందరితో కరచాలనం చేస్తూ మురిసిపోయారు. ఆధునిక యుగంలోని పిల్లలకు ఈ విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాతతరం పాత తరంకు చెందిన కళలను, కళాకారులను, పరిచయం చేయటం ఎంతో అభినందనీయమని అభిమానులు చెప్పుకుంటూ ఉండటం కొస మెరుపు.





## భోగి మంటల్లో జీవోలు కాదు..
# వైసీపీ అబద్ధాలే కాలాయి

(మొదటి పేజీ తరువాయి)
మార్పులు కనిపిస్తే అరాచకం అంటున్నారు.సంక్రాంతి శోభ లేదనడం ప్రజల ఆనందంపై దాడి చేయడమే.అధికారం లేకే వైసీపీకి ఆందోళనలు ప్రజల కోసం కాదు.కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అదే వైసీపీకి మంటగా మారింది.జీవోలు కాల్చొచ్చు కానీ ప్రజల నిజం కాలిపోదు.

## హైకోర్టు మాజీ న్యాయమూర్తికి
## ఘనంగా సంక్రాంతి శుభాకాంక్షలు



**వీరబల్లి, పబ్లిక్ టుడే:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి చింతల వెంకట నాగార్జున రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు ఘనంగా సన్మానించారు.. ఈ క్రమంలో బుధవారం వీరవల్లి మండలంలోని సొంత గ్రామమైన మేడిపల్లిలో తిరుపతికి చెందిన చలమరెడ్డి అడ్వకేట్ వెంకట్రామిరెడ్డి, మనోహర్ రెడ్డి పలువురు హైకోర్టు మాజీ న్యాయమూర్తికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా క్రికెట్ టోర్నమెంట్



**తవణంపల్లి పబ్లిక్ టుడే, జనవరి 14:** తవణంపల్లి మండలంలోని దిగువతడకర పంచాయతీ దిగువతడకర గ్రామం నందు దిగువ తడకర యూత్ టీం ఆర్గనైజర్ అరుణ్ కుమార్, నవీన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంటులో యువకులు పాల్గొనడం జరిగింది. అనంతరం టీం ఆర్గనైజర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ అందరూ కూడా స్నేహపూర్వక వాతావరణంలో పాల్గొని గెలుపు ఓటములకు అతీతంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలని కోరారు. క్రికెట్ టోర్నమెంట్లో ఐదు టీములుగా పోటీపడుతున్నదని ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన వారికి బహుమతిగా కప్ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం యువకులు ఉత్సాహంగా సంక్రాంతిని గుర్తు చేసుకుంటూ క్రికెట్ టోర్నమెంట్ లో పోటీలో పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్ లో రెండు టీములు నిలిచాయి. వీరిలో విన్నర్స్ గా ప్రవీణ్,ప్రసాద్, రాయుడు,ప్రశాంత్, చరణ్,నితిన్, లోహిత్,చిన్ను, సోము,మునికృష్ణ జైవంత్ కార్తీక్,మొదటి ప్రైజ్ లో కప్ సొంతం చేసుకున్నారు. రెండవ టీం రన్నర్ గా హేమంత్, ప్రభాకర్, సతీష్, భరత్, నవీన్, రేవంత్, కార్తీక్, సూర్య, యువరాజ్, వంశీ,ద్రోణ, యశ్వంత్, ప్రశాంత్, వీరు రెండవ బహుమతి గెలుచుకోవడం జరిగింది. అనంతరం గెలుపొందిన రెండు టీం లను టీం ఆర్గనైజర్ అరుణ్ కుమార్ అభినందించి భరోసా నిచ్చారు.

## సంక్రాంతి
# మన సంస్కృతికి ప్రతీక



(మొదటి పేజీ తరువాయి)
స్వయంగా సంప్రదాయ ఎద్దులతో రాతిదూలం లాగుటలో పాల్గొని, సంప్రదాయ కోడి పందాల ప్రదర్శనను తిలకించి, ప్రజలతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. మహిళల ముగ్గుల పోటీలలో ప్రతిభ చూపిన వారికి ప్రథమ బహుమతి రూ.25,000, ద్వితీయ బహుమతి రూ.15,000, తృతీయ బహుమతి రూ.10,000 మంత్రిగారి సతీమణి త్రివేణి, సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సతీమణి ధరణ్య స్వయంగా అందజేశారు.



మహిళల కబడ్డీ పోటీలలో మొత్తం ఏడు జట్లు పాల్గొనగా, ఫైనల్స్‌లో ధర్మవరం కబడ్డీ జట్టు, అనంతపురం కబడ్డీ జట్టుతో తలపడింది. ఇందులో ధర్మవరం జట్టు విజేతగా నిలవగా, అనంతపురం జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతగా నిలిచిన ధర్మవరం జట్టుకు రూ.25,000 ప్రథమ బహుమతి, రన్నరప్‌గా నిలిచిన అనంతపురం జట్టుకు రూ.15,000 ద్వితీయ బహుమతి మంత్రి అందజేశారు. 120 కిలోల ఇసుక సంచులను ఎత్తే పోటీల్లో దుర్గ విజేతగా నిలిచి రూ.15,000 ప్రథమ బహుమతి పొందగా, రాముడు ద్వితీయ బహుమతిగా రూ.10,000, నరేష్ తృతీయ బహుమతిగా రూ.5,000 పొందారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. గ్రామీణ క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం పెరుగుతుంది. ఇటువంటి కార్యక్రమాలు మన సంప్రదాయాలను కాపాడడమే కాకుండా, సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైభవంగా సీతారాముల ఊంజల సేవ



తిరుపతి, జనవరి 14 (పబ్లిక్ టుడే ) పవిత్రమైన ధనుర్మాసం చివరి రోజును పురస్కరించుకొని తిరుపతి బండ్ల వీధిలో వెలసిన రాముల వారి గుడి భజన మందిరం శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల ఊంజల సేవ కన్నుల పండుగ జరిగింది. నెలరోజుల పాటు స్థానికులు ప్రతిరోజు శ్రీరామచంద్ర మూర్తిని స్తుతిస్తూ భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు చివరి రోజు లక్ష్మీనారాయణ హార్డ్వేర్స్ అధినేత తొండమనాటి వెంకటేష్ రెడ్డి దంపతులు ఉభయ దారులుగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామ లక్ష్మణులను ఆంజనేయ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయంలో అత్యంత వైభవంగా ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తొండమనాటి వెంకటేష్ రెడ్డి,ఆలయ ధర్మకర్త పులిగోరు ప్రభాకర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళి రెడ్డి,నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ స్థానికులు తొండమనాటి భూషణ్ రెడ్డి మురుకంబట్టు చంద్రారెడ్డి బొందు రామచంద్రారెడ్డి గంజి సుధాకర్ రెడ్డి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నా రెడ్డి రాజశేఖర్ రెడ్డి జయమ్మ నాగరత్న కేశవరెడ్డి వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

## సీపీఎం సీనియర్ నేత
# అవనిగడ్డ వీరవర్మ మృతి

**- అంతిమయాత్రకు సిపిఎం రాష్ట్ర నేతలు**



**తిరుపతి,జనవరి 14 (పబ్లిక్ టుడే ):** సిపిఎం సీనియర్ నేత అవనిగడ్డ వీర వర్మ (84) బుధవారం నాటి ఉదయం స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉద్యమంలో అవనిగడ్డ వీర వర్మ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. చివరి శ్వాస విడిచేంతవరకు పార్టీ కోసం తపించే వారని సైద్ధాంతిక నిబద్ధతను కనపరిచారని ఆయన వివరించారు. ఏవి వర్మ భౌతిక దేహాన్ని గురువారం నాటి ఉదయం శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలకు అప్పజెప్పనున్నామని పేర్కొన్నారు. ఏవి వర్మ అంతిమయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్, మూలం రమేష్ లతోపాటు జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఏవి వర్మ మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, తెలంగాణ సిపిఎం రాష్ట్ర నేత పి. సోమయ్య, గుంటూరు జిల్లా సిపిఎం కార్యదర్శి కే నేతాజీ, నగర కార్యదర్శి నళినీకాంత్ తదితరులు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

అవనిగడ్డ వీర వర్మకు పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఎం కార్యాలయం వద్ద ఏవి వర్మ భౌతికకాయాన్ని పార్టీ కార్యకర్తలు ప్రజల సందర్శనార్థం ఉంచారు. మాజీ కేంద్రమంత్రి చింతామోహన్, సీనియర్ పాత్రికేయులు రాఘవ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వి. గంగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. హేమలత, సిపిఎం నగర కార్యదర్శి కే. వేణుగోపాల్, మాధవ్ కృష్ణ బుజ్జి, ఎం. నాగార్జున జి. వెంకటేశం, గుణశేఖర్, బాలాజీ, చిన్నా, జయంతి, ఎన్.డి. శీను, నరేంద్ర, అర్జున్ ఎలక్ట్రికల్స్ అధినేత పగడాల అర్జున్, ఎన్. ఆదిశేషారెడ్డి, కోడూరుచంద్ర, వెంకటేష్ లతోపాటు వర్మ కుమార్తెలు అవనిగడ్డ కళ్యాణి అవనిగడ్డ వనజ అవనిగడ్డ పద్మజ తదితరులు పుష్పాంజలి ఘటిస్తూ ఘనంగా నివాళులర్పించారు.

## చిత్తూరు జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**చిత్తూరు జనవరి 14 పబ్లిక్ టుడే :** చిత్తూరు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ భారతి మధు కుమార్, జిల్లా పరిషత్ చిత్తూరు, సంక్రాంతి సందర్భంగా హిందువులు జరుపుకునే పండుగలు అతిపెద్ద పండగ సంక్రాంతి అని ఈ పండుగ ను మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవరోజు కనుమగా మూడు రోజులు జరుపుకుంటారని తెలిపారు. పేద ధనిక తారతమ్యాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు పండగ ను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అందరి బాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని, ఈ సందర్భంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ అభిలషించారు. ప్రతి కుటుంబం భోగి భాగ్యాలతో వెలుగొందాలని భోగిమంటలు, వెచ్చటి వెలుగులు, పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, సుభిక్షంగా కలకలలాడాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు
# వసూలు చేస్తే కఠిన చర్యలు

**- తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి మురళీమోహన్**



తిరుపతి, జనవరి14 (పబ్లిక్ టుడే ): సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తిరుపతి రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళి మోహన్ హెచ్చరించారు. గత ఐదు రోజులుగా తను ఆర్టీవో బృందాలు రంగంలోకి దిగినట్లు ఆయన తెలిపారు. పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెయిర్ మానిటరింగ్ టీమ్స్ ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఏపీఎస్ఆర్టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్ఠంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు.

ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా హెల్ప్‌లైన్ నెంబర్ -- 92816 07001 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు.ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు.గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన 3 బస్సులపై కేసులు నమోదు చేయటం జరిగిందని అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర మోటార్ వాహన నియమ నిబంధనలను ఉల్లంఘించిన 20 బస్సులపై కేసులు నమోదు చేసి 3 లక్షల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీలు మరియు పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పండుగ డిమాండ్ సమయంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ఈ ప్రకటనలో తెలిపారు.

## వెనుజులాపై అమెరికా దాడిని
# మేధావులందరూ ఖండించాలి



**చిత్తూరు జనవరి 14 పబ్లిక్ టుడే:**–వెనుజులపై అక్రమంగా అమెరికా దాడి చేయడాన్ని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని సిపిఎం కూడా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు తెలిపారు సిపిఎం ఆధ్వర్యంలో దాడి నీ నిరసిస్తూ జ్యోతిరావు పూలే విగ్రహం వద్దపోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వాడ గంగరాజు మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ ఖండిస్తున్నాయని భారతదేశం మాత్రం స్పందించకపోవడం దారుణమని ప్రధానమంత్రి వెంటనే స్పందించాలని ఆయన కోరారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ క్రూరంగా దౌర్జన్యంగా వెనిజులాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షున్ని జైల్లో పెట్టడమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆయన ఆక్షేపించారు వెనిజులా అధ్యక్షుడు నేనే అని ప్రకటించుకోవడం దుర్మార్గ మన్నారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పెత్తనాన్ని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు వ్యతిరేకిస్తుంటే మన దేశ ప్రధాని నోరు మెద పకపోవడం అంటే అమెరికాకు మద్దతిస్తున్నట్లు అని ఆయన ప్రశ్నించారు రష్యా దేశం నుండి అతి తక్కువ ధరకు మన దేశం కి ఆయిల్ దిగుమతి చేసుకుంటుంటే దానిని ఆపి వెనిజులా నుండి తీసుకోవాలని ఆంక్షలు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు అలా తీసుకోకపోతే భారతదేశంపై 500 శాతం సుశీఖాలు విధిస్తామని బెదిరించిన మోడీ మాత్రం నోరు మెద పడం లేదని ఆయన ఎద్దేవా చేశారు అత్యధికంగా ఆయిల్ ఉన్న దేశాలపై అమెరికా దాడి చేస్తూ వ్యాపారం కోసం లోపరుచుకోవాలని దాడి చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేంద్ర కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి,సంప్రదాయాలకు సంక్రాంతి ప్రతీక


### - ఎం ఎస్ ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ ఎన్ చిన్నబాబు



**రామచంద్రపురం, పబ్లిక్ టుడే:** భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగలనేని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ ఎన్ చిన్నబాబు అన్నారు. బుధవారం కమ్మపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగలలో మొదటి రోజైన భోగి పండుగ సందర్భంగా అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు గ్రామస్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలఅబశ్రీశ్రీని, మన సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా భావితరాలకు అందించాలని కోరుకున్నారు. గ్రామంలో గ్రామస్తులందరూ తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులను ధరించి భోగి మంటలు , గుబ్బిల్లాటలు కోలాటాలు, గంగిరెద్దులు విన్యాసాలు, హరిదాసు సంకీర్తనలు, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. విదేశాలలో స్థిరపడిన ఎన్నారైలు సంక్రాంతి పండుగకు సొంత గ్రామానికి చేరుకొని సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్ నీలకంట చౌదరి, సురేష్ నాయుడు, మధు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.




## ముగ్గుల పోటీలు



**శాంతిపురం పబ్లిక్ టుడే :** రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సాయిరాం యూత్ సహాయ సహకారాలతో గ్రామంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.మహిళలు ముగ్గుల పోటీలలో ఉల్లాసంగా ఉత్సాహంగా పండగ వాతావరణం లో తెలుగింటి ఆడపడుచులు అందరూ వివిధ రకాల ముగ్గులను వేశారు.ముగ్గుల పోటీలు ఎంపికలో ప్రేమ మొదటి బహుమతి,నాగమణి రెండో బహుమతి, కృష్ణవేణి మూడో బహుమతి మరియు గీతిక లకు నాలుగవ బహుమతి, ఐదవ బహుమతి లావణ్య లను న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసి బహుమతులను అందించారు.అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి మురుగేష్,రెస్కో డైరెక్టర్ బసవరాజు,ఎస్సై నరేష్, పంచాయతీ కార్యదర్శి కే వై శివ శంకరయ్య, మాజీ సర్పంచ్ చెంగారెడ్డి, నాయకులు వాజిద్, కుమార్,రామప్ప,గోపినాథ్, నారాయణ, రఘుపతి,ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ మరియు సాయిరాం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వి.కోటకు తూర్పు వైపునే బైపాస్

### - మాజీ మార్కెట్ చైర్మన్ రామన్న



**వి కోట పబ్లిక్ టుడే:** వీకోట మండల ప్రజల తీయనైన కలలు నిజమవుతున్నాయని వీకోట మండలానికి తూర్పు వైపునే బైపాస్ మంజూరుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర నాయుడు తెలిపారు. పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం రామచంద్ర నాయుడు మీడియాతో చిట్ చాట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏటా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో కలిసి నూతన సంవత్సరము మరియు సంక్రాంతి పండుగలో భాగంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీని రాబోవు ఎన్నికల్లో గెలిపిస్తే ఖచ్చితంగా మండలానికి తూర్పు వైపున బైపాస్ రోడ్డు వేస్తామని ఆనాటి అంబేద్కర్ సర్కిల్లో మాట్లాడిన మాటలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా మండలంలోని అన్ని పార్టీలను సమన్వయం చేసుకొని తూర్పు వైపున బైపాస్ కోసం అనేక ధర్నాలు మౌన దీక్షలు సంతకాల సేకరణ వివిధ మార్గాల్లో ప్రభుత్వానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని కోరికతో ముందుకు వెళ్ళాం అన్నారు. మరో అడుగు ముందుకేసి అధికారపక్షంలోని 18 పంచాయితీ సర్పంచులు కూడా తమ లెటర్ ప్యాడ్ ఫార్మేట్ లో సంతకాలు చేసి ఉన్నతాధికారులకు పంపించిన సంఘటనలు గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమై తర్వాత డిగ్రీ కళాశాల ఆగిపోయిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు డిగ్రీ కళాశాల తో పాటు నాయక్ నేరు నుండి తమిళనాడు బార్డర్ వరకు రోడ్డును విస్తరింప చేయాలని, ముఖ్యమంత్రి చొరవ చూపాలన్నారుప్రతి ఒక్కరూ చదువుకుంటే వారి జీవన ప్రమాణ శైలిలో మార్పు వస్తుందని ఆయన పేర్కొన్నారు. మండలంలోని చిన్నపిల్లలు కచ్చితంగా చదువుకొని విద్యావంతులు కావాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి సోము పాల్గొన్నారు.

## యనమలమంద దళితుల భూమిలో దౌర్జన్యంగా వైసిపి అగ్రవర్ణాలు రహదారికి యత్నం

### - న్యాయం చేస్తానని మంత్రి నారా లోకేష్ హామీ



**వెదురుకుప్పం, జనవరి 14, పబ్లిక్ టుడే:** వెదురుకుప్పం మండలం యనమల మంద హరిజనవాడలో భూ వివాదం రాజకీయ రంగు పులుముకుని తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. తరతరాలుగా దళితుల అనుభవంలో ఉన్న భూమిపై అక్రమంగా దారి వేయాలన్న ప్రయత్నాన్ని అడ్డుకున్నందుకు వైసీపీకి చెందిన వ్యక్తులు దాడులకు పాల్పడేందుకు ప్రయత్నించారని దళిత కుటుంబాలు బుధవారం మంత్రి నారా లోకేష్ ను కలిసి సమస్యను వివరించారు. దళితులైన బాలయ్య, వెంకటేష్లు తమ కుటుంబాల తరఫున అనుభవంలో ఉంచుకుంటున్న భూమిలోకి బలవంతంగా దారి వేయాలని అదే గ్రామానికి చెందిన యుగంధర్ రెడ్డి ప్రయత్నించారని వారు పేర్కొన్నారు. ఈ భూమి తమ తాతల కాలం నుంచి తరతరాలుగా అనుభవంలో ఉందని, చట్టబద్ధంగా తమ హక్కు అని బాలయ్య, వెంకటేష్లు మంత్రి నారా లోకేష్ కు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తమపై దౌర్జన్యం చేసి ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేశారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పాలనలో కూడా తమకు న్యాయం జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు వైసీపీ నాయకులైన ఈ వ్యక్తులకు ప్రస్తుతం టీడీపీ మండల నాయకుడు మోహన్ మురళి, చంగల్ రాయ రెడ్డి, , బోడిరెడ్డి సుధాకర్ రెడ్డి పూర్తి మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. "వైసీపీ వాళ్ల దౌర్జన్యానికి టీడీపీ నాయకుల వత్తాసు లభిస్తే, మేము టీడీపీ కార్యకర్తలుగా కొనసాగాలా లేదా?" అంటూ తీవ్ర మనోవేదన వ్యక్తం చేశారు. తమపై జరుగుతున్న వేధింపులు ఆగకపోతే, తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం అంటూ బాలయ్య, వెంకటేష్లు ఆవేదన వ్యక్త పరిచారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వద్దు

## - సీఎం చంద్రబాబుకు ఇకనైనా సద్బుద్ధి రావాలి
## - వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ స్పష్టీకరణ





**పరిగి, పబ్లిక్ టుడే :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండల కేంద్రంలోనిఎర్రగుంట పంచాయతీ నేతలపల్లి గ్రామంలో మాజీ మంత్రి, వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా భోగి మంటలు వేసిన పార్టీ నాయకులు. పీపీపీ విధానం లోకి మెడికల్ కాలేజీలకు సంబంధించిన జీఓ ప్రతులు ఆ మంటల్లో దహనం చేసి,

నిరసన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ మాయమాటలు, అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి, గత 19 నెలలుగా మోసం, వంచనతో పాలన సాగిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీ నెరవేర్చకుండా సీఎం చంద్రబాబు మరోసారి ప్రజలకు వెన్నుపోటు పొడిచారు. అందుకే కూటమి పెద్దల మనసుల్లో నిండి ఉన్న మోసం, వంచన, నిరంకుశత్వం వంటి దుర్గుణాలన్నీ ఈ భోగి మంటల్లో కాలిపోవాలని, కనీసం ఇప్పుడైనా ప్రజలకు మేలు చేసేలా సీఎం చంద్రబాబుకు సద్బుద్ధి ఇవ్వాలని దేవుడిని ప్రార్థించాం. ముఖ్యంగా ప్రజారోగ్య రంగాన్ని నిర్వీర్యం చేసేలా 10 కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఆయన మనసు మార్చాలని దేవుడిని ప్రార్థించాం. అలాగే, ఆ నిర్ణయంపై మా నిరసన వ్యక్తం చేస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు సంబంధించిన జీఓ ప్రతులు భోగి మంటల్లో దహనం చేసామన్నారు. కూటమి ప్రభుత్వం కొలువు దీరిన నాటి నుంచి యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు.. ఇలా అన్ని వర్గాలకు తీవ్రమైన ద్రోహం చేశారు. ఇకనైనా వారి మేలు గురించి ప్రభుత్వం ఆలోచించాలి. వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లూ రాష్ట్ర ప్రజలంతా సంక్రాంతి పండుగను ఎంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకొంటే, కూటమి ప్రభుత్వం వచ్చాక జరుగుతున్న ఈ రెండో సంక్రాంతికి కూడా ఏ ఇంటా ఆ శోభ కనిపించడం లేదు. ముఖ్యంగా కూటమి పాలనలో మహిళలు అన్ని విధాలుగా నష్టపోయారు. ఇకనైనా గత ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో రైతు కార్మిక సంఘాల నిరసన

## - కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాల జీవో పత్రాలు దహనం




**ధర్మవరం, పబ్లిక్ టుడే :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ధర్మవరం పట్టణంలో ధర్మవరం పట్టణం గాంధీ నగర్ సర్కిల్ నందు, సిఐటియు, రైతు సంఘం, చేనేత కార్మిక సంఘం, మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీవో పత్రుల దగ్ధం, ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ లో కార్మికులకు, ఉద్యోగులకు, నష్టం వాటిల్లే విధంగా పనిగంటలను పెంచి కార్మికుల హక్కులను హరించడం, అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మారుస్తూ విబిజి రాంజీ అనే పేరుతో, కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకుని రావడం, రైతులకు, కార్మికులకు నష్టం కలిగించే విధంగా జీవోలను తీసుకొని రావడంతో, ఆ యొక్క జీవో పత్రులను, భోగిమంటల్లో కాల్చి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు, రోజు కూలి 600 రూపాయల సాధన కోసం, గ్రామీణ/మరియు ప్రాంత వ్యవసాయ మరియు ఉపాధి కూలీలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి జంగాలపల్లిపెద్దన్న, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష, జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శేషంపల్లి మారుతి, సిఐటియు నాయకులు అది నారాయణ షేక్షావలి, అంగన్వాడి నాయకురాలు అరుణ, చేనేత కార్మికులు, వెంకటస్వామి, సన్నప్పయ్య, పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

## - టిఎన్‌టియుసి నియోజకవర్గ ఉపాధ్యక్షులు పి.మహాలింగప్ప



**అమరాపురం, పబ్లిక్ టుడే:** మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు టిఎన్టియుసి తాలూకా ఉపాధ్యక్షుడు పి మాలింగప్ప ప్రజలందరికీ ప్రజలు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబమే ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, 2026వ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, సమృద్ధిగా పంటలు పండించుకోవాలని, భూత దయాలు ఈ భోగిమంటలో భస్మం అయిపోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా 2026 వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని టిఎన్టియుసి తాలూకా ఉపాధ్యక్షులు మాలింగప్ప ప్రజలందరికీ భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జై భీమ్ యూత్ అసోసియేషన్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**అమరాపురం, పబ్లిక్ టుడే:** అమరాపురం మండల్ పరిధిలోని కెంకెర గ్రామంలో బుధవారం భోగి సంక్రాంతి సందర్భంగా ప్రతి ఏటా గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువకుల నైపుణ్యాన్ని బయటకి తీయడానికి జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ఆర్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నరసింహప్ప, ప్రధాన కార్యదర్శి శివన్న, ప్రారంభించినట్లు జై భీమ్ యూత్ అసోసియేషన్ యువకులు తెలిపారు. జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలను చేపడితే గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులు చైతన్యవంతులు కావడానికి, ఇతర యువకులు ఆసక్తి పెరగడానికి ఆస్కారం ఉందని ఆయన తెలియజేశారు, ఇందులో గెలుపు పొందిన యువకులకు మొదటి బహుమతి 12 వేల రూపాయలను, ద్వితీయ బహుమతి 6000 రూపాయలను ఇవ్వనున్నట్లు జై భీమ్ యూత్ అసోసియేషన్ యువకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నరసింహప్ప, ప్రధాన కార్యదర్శి శివన్న , జై భీమ్ యూత్ అసోసియేషన్ యువకులు, ప్రభాకర్ మారుతి, శివరాజ్, మంజునాథ్, భరత్, , భూతరాజ్, హనుమంతరాయ, ఆటో మను, యానిమేటర్ సిద్దేశ్వర, జై భీమ్ యూత్ అసోసియేషన్ యువకులు క్రికెట్ ఆటగాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈఈఎంఎటి మెయిన్స్‌లో ఏపీఎంఎస్ ధర్మవరం విద్యార్థుల ప్రతిభ

**ధర్మవరం, పబ్లిక్ టుడే:** ఎడ్యుకేషనల్ ఎపిఫనీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈఈఎంఎటి--2026 మెయిన్స్ పరీక్షల్లో ఏపీఎంఎస్ ధర్మవరం పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 7 వ తరగతిలో ఆర్. హితేశ్వర్ జిల్లా స్థాయి 2వ ర్యాంకు (రూ.5,000), బి.హర్ష వర్ధన్ రెడ్డి జిల్లాస్థాయి 3 వ ర్యాంకు (రూ3,000) సాధించగా, జి. ప్రహాసిని మండల స్థాయి 1 వ ర్యాంకు, ఇ. హేమానంద్ మండల స్థాయి 2 వ ర్యాంకు (ఒక్కొక్కరికి 1,000) సాధించారు. 10 వ తరగతిలో జి. కీర్తన జిల్లా స్థాయి 1వ ర్యాంకు (రూ.12,000), ఎం.కె. సంజయ్ జిల్లా స్థాయి 2వ ర్యాంకు (రూ.10,000) సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఆర్. పద్మశ్రీ విద్యార్థులను అభినందిస్తూ, మెంటర్ ఉపాధ్యాయులు వల్లంశెట్టి లక్ష్మీ ప్రసన్న సాయి (టీజీటీ సైన్స్), పి.విజయ కుమారి లను ప్రత్యేకంగా ప్రశంసించారు. విజేతలకు ఫిబ్రవరి 1న విజయవాడలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

# తెలుగు లోగిళ్లలో మొదలైన సంక్రాంతి సంబరాలు

**- భోగి మంటల కాంతులతో వెలిగిన పల్లెలు**





**బత్తలపల్లి, పబ్లిక్ టుడే :** తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండుగైన మకర సంక్రాంతి సంబ రాలు అంబ రాన్నంటాయి. మూడు రోజులు పాటు జరిగే పండుగలో భాగంగా భోగి పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో తెల్లవారుజాము నుంచి పాత వస్తువులను భోగి మంటలలో వేసి చెడు ఆలోచనలను వదిలేసి కొత్త జీవితానికి స్వాగతం పలుకుతూ వేడుకను చేసుకున్నారు. భోగి మంటల చుట్టూ యువత, చిన్నారులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. అనంతరం సాయంత్రం చిన్నారులకు ఎటువంటి కీడు తగలకుండా ఆయురారోగ్యాలు కలగాలని పూలు, రూకలు, రేగుపండ్లు కలిపిన భోగి పళ్ళను చిన్నారుల మీద పోసి ఆశీర్వదించారు. అనంతరం చిన్నారులకు దిష్టి తీసి రేగు పళ్ళను ఎవరూ తొక్కని చోట గంగలో వదిలారు.

# ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి

**- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

**- జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు**



**అనంతపురం, పబ్లిక్ టుడే :** సంక్రాంతి పండుగ వేళ ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ఓ ప్రకటనలో సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి' అని పేర్కొన్నారు. తెలుగు ప్రజలు ఎంతో ప్రత్యేకంగా జరుపుకునే ఈ పండుగ వేళ తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

# ప్రజల జీవితాల్లో సంక్రాంతి కొత్త వెలుగులు నింపాలి

**- సాకే వినయ్ కుమార్**



**బత్తలపల్లి, పబ్లిక్ టుడే :** ధర్మవరం నియోజకవర్గంలోని ప్రజల జీవితాలలో సంక్రాంతి కొత్త వెలుగును నింపాలని ధర్మవరం నియోజకవర్గ బీఎస్పీ నియోజకవర్గ సమన్వయకర్త సాకే వినయ్ కుమార్ తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రజలకు, అధికారులకు, అనధికారులకు బి.ఎస్.పి కార్యకర్తలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మకర సంక్రాంతి పర్వదినం ప్రతి ఇంట్లో ఆనందం, ఆరోగ్యం, ఐక్యతను తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతులు, కూలీలు, కార్మికులు, మహిళలు, యువత అందరూ సుఖసంతోషాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు. బహుజనుల హక్కుల రక్షణ కోసం, వారి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం బహుజన సమాజ్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. సంక్రాంతి పండుగ బహుజన ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపి, సమానత్వ సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు.

# జర్నలిస్టులపై రాజకీయ కక్ష సాధింపు తగదు

**- తెలంగాణలో అర్ధరాత్రి ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టులు**

**- ప్రశ్నించే గొంతులు నొక్కేయత్నమే**

**- ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేపీ కుమార్**



**అనంతపురము, పబ్లిక్ టుడే:** అసత్య, నిరాధార కథనాలు ప్రసారం చేశారన్న ఆరోపణలతో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లో ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టులు అక్రమమని, జర్నలిస్టులపై రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడం హేయమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ కేపీ కుమార్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ.. చట్ట నిబంధనలు పాటించకుండా, అర్ధరాత్రి సమయంలో ఎన్టీవీ జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్ లను అరెస్టు చేయడం మీడియా స్వేచ్ఛను హరించడం, ప్రశ్నించే గొంతులు నొక్కే ప్రయత్నమేనని అన్నారు. ఎలాంటి సర్చ్ వారెంట్ కూడా లేకుండా కార్యాలయంలోకి పోలీసులు చొరబడ్డం, అక్కడి సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడంతో పాటు, భావ ప్రకటనా స్వాతంత్ర్యాన్ని ప్రశ్నార్థకం చేస్తోందన్నారు. సాధారణంగా జర్నలిస్టులు, లేదా వార్త సంస్థ నిరాధార, అసత్య వార్తా కథనాలు ప్రచురించినా, ప్రసారం చేసినా ఖండన కోరే స్వేచ్ఛ, హక్కు బాధితులుగా భావించే వారికి ఉంటుందన్నారు. ఒకవేళ స్పందించకపోతే.. చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చని, అలా చేయకుండా సీనియర్ జర్నలిస్టులైన ముగ్గురిని తీవ్రవాదుల తరహాలో అరెస్టు చేయడం ఎంత మాత్రం తగదని ఖండించారు. విచారణకు సహకరిస్తామని చెప్పి సెల్ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారని, పారిపోయే ప్రయత్నం చేశారని హైదరాబాద్ సిపి సజ్జనార్ పేర్కొనడం సహేతుకం కాదన్నారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే ప్రభుత్వం బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జీవోలను భోగి మంటల్లో దహనం

**- జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**



**అనంతపురం, పబ్లిక్ టుడే:** భోగి పండుగ సందర్భంగా స్థానిక వైస్సార్సీపీ జిల్లా కార్యాలయం వద్ద, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకశీగా నిర్వహించిన వినూత్న నిరసన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పి.పి.పి. జి.ఓ. కాపీలను భోగి మంటల్లో దహనం చేసారు. చైర్పర్సన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు ఈ పి.పి.పి. విధానం తెచ్చిందని, ప్రైవేటీకరణను రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టినా తామంతా ముందు ఉండి విజయవంతం చేయడానికి కృషిచేస్తామని తెలిపారు. జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయరు, కార్పోరేటర్లు, వైసీపీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైసీపీ సీనియర్, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధర్మవరంలో సంక్రాంతి సంబరాలు

- ఎద్దుల బండిపై వచ్చి పండుగను ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- భోగి త్యాగానికి, పునరుత్థానానికి ప్రతీక
- మన సంస్కృతి మన భవిష్యత్ - భోగి పండుగతో ప్రజల జీవితం కొత్త దిశలో సాగాలి
- కీలు గుర్రాలు, గురవయ్యలతో కలిసి నర్తించిన మంత్రి - డ్రమ్స్ వాయించి కళాకారులను ప్రోత్సహించిన మంత్రి





**ధర్మవరం, పబ్లిక్ టుడే:** సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం ధర్మవరం పట్టణం కాలేజ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా కాలేజ్ సర్కిల్ నుంచి ఎద్దుల బండిపై కాలేజ్ గ్రౌండ్‌కు చేరుకొని అందరి మన్ననలు పొందారు. అనంతరం కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామి ప్రత్యేక పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. తదుపరి భోగి మంటలు వెలిగించి పండుగకు శు భారంభం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భోగి అనేది మకర సంక్రాంతికి ముందు రోజు జరుపుకునే పండుగ. ఇది పాత అలవాట్లు, కష్టాలను విడిచిపెట్టి కొత్త ఆశలు, కొత్త వెలుగులతో జీవితం ప్రారంభించడానికి సంకేతం. భోగి అంటే త్యాగం, విసర్జన, వెలుగు, వేడి, విశ్వాసం. దక్షిణాయనంలో ఎదురైన కష్టాలను భోగి మంటల్లో కాల్చి, ఉత్తరాయణంలో సుఖసంతోషాల దిశగా పయనించే పండుగ ఇది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ, అలాగే ధర్మవరం నియోజకవర్గ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు. అని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు తరతరాలకు అందాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరగాలి. రైతు జీవితం, పశుసంపద ప్రాముఖ్యత, గ్రామీణ ఐక్యతను గుర్తుచేసే సంక్రాంతి సంబరాలు యువతలో కూడా సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయి. అని పేర్కొన్నారు. అనంతరం హరిదాసు, గంగిరెద్దు ప్రదర్శనలు, గ్రామీణ కుటీరాలు, పాల పొంగులు, నవధాన్యాల ప్రదర్శన, కీలు గుర్రాలు, గురవయ్యలు, పూరుములు వంటి సంప్రదాయ కళారూపాలను మంత్రి ఆసక్తిగా వీక్షించారు. అలాగే మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్, తోలుబొమ్మలాట, సోలార్, అగ్రికల్చర్, హార్టికల్చర్ స్టాల్స్‌ను కూడా పరిశీలించారు. కీలుగుర్రాలు, గురవయ్యలు, పూరుములు కళాకారులతో కలిసి మంత్రి స్వయంగా నృత్యాలు చేయడం, డ్రమ్స్ వాయించడం ద్వారా అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రజలతో మమేకమై పండుగ ఆనందాన్ని పంచుకున్న మంత్రిగారి ఈ సహజమైన భాగస్వామ్యం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలకు

# క్రికెట్ కెప్టెన్ దీపికకు రాష్ట్రపతి నుండి ఆహ్వానం

**అమరాపురం, పబ్లిక్ టుడే:** మండల పరిధిలోని తంబాలటి గ్రామానికి చెందిన అంధోళ క్రికెట్ కెప్టెన్ దీపికా కు రాష్ట్రపతి ద్రౌపది మురుము నుండి గణతంత్ర వేడుకలకు ఆహ్వానం అందింది. ఈ నెల 26 వ తేదీన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు హాజరుకావాలని భారత దేశ అందుల క్రికెట్ కెప్టెన్ దీపికా కు ఆహ్వానం రాష్ట్రపతి ద్రౌపది మురుము కార్యాలయం నుండి ఆహ్వానం పంపడంతో వాటిని దీపికా స్వగ్రామమైన అమరాపురం మండలం తంబాలట్టి గ్రామానికి తపాలా శాఖకు చెందిన ఉద్యోగులు ఆమె ఇంటికి వెళ్లి ఆహ్వానాన్ని



అందించారు. ఈ సందర్భంగా కెప్టెన్ దీపిక మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనాలని తనకు రాష్ట్రపతి నుంచి ఆహ్వానం అందడం ఎంతో ఆనందదాయకమని ఈ వేడుకలను తాను స్వయంగా తిలకించడం తనకెంతో అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమెకు ప్రత్యేకంగా ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు.